కైలాసం...
మహాగణపతికి హఠాత్తుగా మెళకువొచ్చింది.
ఎంత చక్కటి ఆలోచన. ఆనందంతో స్వామి తొండం నిమురుకున్నారు.
ఇకెంతమాత్రం ఆలస్యం చేయలేదు.
కాలింగ్ బెల్ కొట్టి మూషికుణ్ణి పిలిచి అధిరోహించాడు
ఠంగ్...ఇద్దరూ మాయమయ్యారు.



గణపతిదో తుత్తి

ఏవీయస్

"నవ్వుల రథం" వత్రిక ఎడిటర్ గది.

ఎడిటర్‌కు పిచ్చెక్కంత సంతోషంగా ఉంది. ఎదురుగా కుర్చీలో సాక్షాత్తూ మహా గణవతి. వక్క కూర్చీలో కాలుమీద కాలేసుకుని మిన్నర్ మూషిక్.

"స్వామీ... ఒక్కరోజు జర్నలిస్టుగా వనిచేయాలన్న మీ ఆలోచన సింప్లీ సూపర్బ్. ఆ అవకాశం మా వత్రికకు రావటం నా అదృష్టం" ఎంతో మురిసిపోతూ అన్నాడు ఎడిటర్ తిక్కన.

"నాకు పొగడ్తలు గిట్టవు. గతంలో కొన్ని చేదు అనుభవాలు తిన్నాను. నా కేదైనా అసైన్‌మెంట్ ఇస్తే బయల్దేరతా." చాలా నిక్కచ్చిగా అన్నారు స్వామి.

గణాధివతి సీరియస్‌గా ఉన్నాడని గ్రహించాడు తిక్కన.

"ఓ.కె. స్వామీ. మీ టైమ్ వేస్ట్ చేయను. పాయింట్‌లో కొస్తాను. మేం వినాయక చవితి స్పెషల్ ఇమ్యా ప్లాన్ చేస్తున్నాం. దానికి మీరేదైనా ఓ ఐటమ్ చేయగలిగితే వెరైటీగా ఉంటుంది". చెప్పాడు ఎడిటర్.

"మంచి ఆలోచన. భారతదేశంలో దివంగత రాజకీయ నాయకుల చతురోక్తులు కొన్ని నేను చదివాను. వండర్‌ఫుల్. అలాగే కొందరు వ్రస్తుత పొలిటికల్ లీడర్స్‌ను కలిసి జోక్స్ కలెక్ట్ చేస్తా. ఏదో ఒక పార్టీ కలర్ రాకుండా అన్ని పార్టీలను కలుస్తా-ఎలా వుంటుంది".

ఎడిటర్ 'హుర్రే' అని ఎగిరి గంతేశాడు. ముందున్న టేబిల్ తగిలి మోకాలు వాచింది. ఆ అరుపుకు భయపడి 'మూషిక్' బయటికి వరుగుతీశాడు.

★ ★ ★

వ్రతివక్ష నాయకుడి ఛాంబర్. ఆయన లేరు.

తర్వాత స్థాయి నాయకుడున్నాడు.

గణవతి నేరుగా పాయింట్లోకొచ్చేశారు.

"చవితి స్పెషల్‌కు ఏదైనా ఒక 'ఛలోక్తి' చెప్పండి" అడిగారు స్వామి.

"తప్పకుండా. రానుకోండి. వ్రస్తుత అధికార పార్టీ హయాంలో రాష్ట్రం చంకనాకిపోతోంది. ఈ రాష్ట్రాధినేత వత్తి వెధవాయ్. శుంఠ చవట. నన్నాసి. దగుల్బాజీ. దగాకోరు. కేడి నెంబర్ వన్. వెంటనే ఈ వ్రభుత్వాన్ని రద్దుచేసి మా కవకాశం ఇవ్వాలి." ఆవేశంగా చెప్పేశాడు.

"ఈ మేటర్ ఏజిటేజ్‌గా ఫస్ట్ పేజీలో వచ్చేలా చూడండి". ఓ నలహా కూడా ఇచ్చాడు.

"ఇది" నవ్వుల రథం" అనే కామడీ మేగజైన్‌కు నాయనా" అప్పటికే ఖంగుతిన్న విన్నాయకుడు మెల్లగా చెప్పాడు.

"నో ప్రాబ్లమ్ నా స్టేట్‌మెంట్‌కు ఆ వ్రత్యేకతోడుంది. వస్తా." వెళ్లిపోయాడు. నాయకుడు.

ఎదురుగా బిక్కమొహంతో వినాయకుడు.

రాష్ట్రాధినేత మందిరం...

న్యాయానా గణవతి రావడంతో అప్పాయింట్‌మెంట్ ఈజీగానే దొరికింది.

విషయం మొత్తం వివరించాడు వినాయకుడు.

సావధానంగా విన్న రాష్ట్రాధినేత "వ్రతివక్ష నాయకుడు ఏం ఛలోక్తి చెప్పారు." అనడిగాడు.

జర్నలిజం ఎథిక్స్‌కు విరుద్ధమైనా తప్పనినరై చెప్పాడు గణవతి. ఒక్కసారి మండివడ్డాడు ముఖ్యమంత్రి కోపంతో ఎదురుగా వున్న కుర్చీలు, టీపాయ్ తన్నేశారు.

ఒక్కక్షణం ఏక దంతుడికి భయమేసింది.

"రానుకోండి. ఈ వ్రతివక్ష పార్టీ రాష్ట్రాభివృద్ధిని దెబ్బతీస్తోంది. అప్పోజిషన్ వాళ్ళందరూ వత్తిన్నర వెధవాయ్‌లు. శుంఠన్నర శుంఠలు. చవట ముప్పాతిక చవటలు. పిచ్చి నన్నానులు. దగుల్బాజీలు. దగాకోర్లు. కేడీ నంబర్ వన్‌ఏ'లు. "అధినేత ఊగిపోతూ చెప్పాడు.

"ఈ మొత్తం అక్షరం పొల్లు పోకుండా వబ్లిష్ కావాలి. అవసరమైతే మీ ఎడిటర్‌తో నేను మాట్లాడ్తా. వస్తా. అవతల నాకు 'విన్తరణ' గొడవుంది. చకచకా వెళ్ళిపోయాడు. అధినేత.

పావం గణవతికి చెప్పలేనంత కోపం.. ఆశ్చర్యం.. దిగులు..అయినా వట్టువదలని విఘ్నాధివతిలా బయలుదేరారు.

★ ★ ★

రాష్ట్రంలో తృతీయ శక్తి అని చెప్పబడే పార్టీ నాయకుణ్ణి కలిశాడు స్వామి.

"వాళ్ళిద్దరూ వెధవాయ్‌లే.. శుంఠలే.. చవటలే... నన్నానులే... దగుల్బాజీలే... దగాకోరులే... వాళ్ళిద్దరే రాష్ట్ర నాశనానికి కారకులు. మాకెప్పటికైనా అవకాశం రాకపోదు. అప్పుడు చూపిస్తాం మా తడాఖా. అక్షరం పొల్లు పోకుండా ఈ మ్యాటర్ అంతా కవర్ అయ్యేట్లుగా చూడండి" అభ్యర్థనగా అన్నాడు.

గణవతి మవ్వునంగా వెనక్కుతిరిగాడు.

★ ★

ఏ రాజకీయ పార్టీ నాయకుడి దగ్గరికి వెళ్ళినా ఇదే వరిస్థితి. పావం మూషిక వాహనుడి వరిస్థితి అయోమయంగా తయారైంది. ఛలోక్తులకోసం బయలుదేరితే ఇదేమిటిలా... తన ఒకరోజు నరదా ఇలా అయిందేమిటి....కనీనం ఒక్క జోక్‌కూడా దొరకదా...

"దండాలు స్వామీ..." ఎదురుగా ఒకసామాన్యుడు..

"నీ పేరు..." స్వామి అడిగారు.

"ఏదయితేనేమి నీ భక్తుణ్ణి.. సామాన్య ఓటర్ని. తవ రేంటి ఇటొచ్చారు" చేతులు కట్టుకుని అడిగాడు. స్వామి చెప్పాడు.

"మీ నాయకులందరూ జోక్స్ చెప్పమంటే ఇలా చేశారు. నువ్వయినా ఏదో ఒకటి చెప్పు. దీనంగా అన్నాడు స్వామి.

"స్వామీ... అల్లందరూ మంచోల్లే. పావం! శానా అమాయకులు.. అట్టాంటోళ్ళను గద్దెనెక్కించిన నేనే వెధవాయ్‌ని.. శుంఠని... నన్నాసిని... దగుల్బాజీని... దగాకోరును. నేనెన్నుకున్న తర్వాతే అల్లు అట్టాగయ్యారు. అనలు నా సెయ్యి సెడ్డది. నా ఓటంతకంటేమహా సెడ్డది."

మహాగణవతి మహానంద వడిపోయాడు... జోక్ దొరికింది. 'నవ్వుల రథం' ఆఫీసుకు వరుగు తీశాడు. వెనకాల ఆటోలో మూషికుడు ఆయన్ను ఫాలో అయ్యాడు.

★ ★ ★

[ఎవర్నీ ఉద్దేశించికాదు.. ఉత్తుత్తికే...]

చిత్ర చరిత్ర విచిత్రాలు

1. 'గిడిగిడి' అంటూ గిలిగింతలు పెట్టిన హాస్య నటుడెవరు? ఏచిత్రంలో? దాని దర్శకుడెవరు?

2. అదే నటుడు మరో చిత్రంలో వ్రయోగించిన ఊత వదం అతని వతనానికి దారి తీసింది. ఏమిటా ఊతవదం? ఏ చిత్రంలో?

3. 'చచ్చుకే, చచ్చుకే' అంటూ చప్పట్లు కొట్టించుకుని అగ్రశ్రేణి హాస్యనటుడైన నటుడెవరు? ఏ చిత్రంలో

4. "తులసమ్మక్కా' అంటూ అందరినీ నవ్వించిన కామెడీ- కారక్టర్ యాక్టరెవరు? ఏ చిత్రంలో

5. గయ్యాళి అత్తగా బ్రాండ్ పొందిన హాస్యనటి ఎవరు? ఆమె తొలి చిత్రం ఏది?

6. అల్లురామలింగయ్యను వెండి తెరకు వరిచయం చేసిన వారెవరు? ఏ చిత్రంలో

7. రాజబాబును చిత్రరంగానికి వరిచయం చేసిన వారెవరు? ఏచిత్రంలో?

8. సూర్యకాంతం వ్రధాన భూమికలో నటించిన విజయా వారి చిత్రం ఏది? దాని దర్శకుడెవరు?

9. తమిళ నిర్మాత, కన్నడ నటులు, మహారాష్ట్ర దర్శకునితో అద్యంతం హాస్య సంభాషణలతో తీసిన తెలుగు పౌరాణిక చిత్రం ఏది? వ్రాసిన వారెవరు?

వినాయక చవితిలో వినాయకుడిగా నటించిన హాస్యనటుడెవరు?

జవాబులు

1. కస్తూరి శివరావు గుణసుందరికథ, కె.వి. రెడ్డి.
2. అవకాయబద్ద. అప్పడాలకర్ర- బాలరాజు.
3. రేలంగి వెంకట్రామయ్య- దొంగరాముడు.
4. సి.యస్.ఆర్. ఆంజనేయులు. గృహ వ్రవేశం.
5. సూర్యకాంతం- నారద నారది.
6. గరికపాటి రాజారావు- వుట్టిల్లు.
7. అడ్డాల నారాయణరావు- సమాజం.
8. గుండమ్మకథ- కమలాకరకామేశ్వరరావు.
9. ఎ.వి.ఎం. వారి 'భూకైలాస్' బలిజేవల్లి లక్ష్మీకాంత కవి.
10. బొడ్డపాటి.

-గౌతమ్